ఆకట్టుకున్న శ్రీరామ నాట్యార్చన

రామంతాపూర్, ఏప్రిల్ 20: ఉప్పల్ మినీ శిల్పారామంలో సత్య కృష్ణ కూచిపూడి కళానిలయం సంయుక్త నిర్వహణలో ఆదివారం జరిగిన శ్రీరామ నాట్య అర్చన అనే వినూత్న కార్యక్రమం ఆహుతులను ఎంతో అలరించింది.కూచిపూడి సంప్రదాయ భాగవతులు తాడేపల్లి సాయికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రథమంగా శ్రీరామ సంగీత విభావరి బాల రామాయణం చిన్నపిల్లల నాట్యార్చన అలరించింది. దాదాపు 40 మంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

జగద్గిరిగుట్ట : పేదలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు నాయకులు అన్నారు. జగద్గిరిగుట్ట శిరిడి హిల్స్‌లో శంకర్‌నాయక్ జ్ఞాపకార్థం ఆయన కుమార్తె డాక్టర్ దివ్యరేఖ ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వివిధ విభాగాల నిపుణులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు జైహింద్, మహేందర్, నర్సింగ్, శేషారెడ్డి, శోభానాయక్, సౌమ్య, విఠల్ పాల్గొన్నారు.

రేపు విశ్వ తెలుగు-వెలుగు పురస్కారాలు ప్రదానం

ఖైరతాబాద్, ఏప్రిల్ 20 : అంతర్జాతీయ సాంస్కృతిక, సారస్వత సంఘం (ఇట్కలా) ఆధ్వర్యంలో ఈ నెల 22న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలుగు-వెలుగు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు, సంస్కృతి రత్న డాక్టర్ కె. ధర్మారావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ కళాకారులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారికి ఈ పురస్కారాలను అందజేస్తామన్నారు. కార్యక్రమానికి శాసనమండలి సభాపతి గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

లేమూరులో వడగళ్ల వాన

- పండ్లతోటలు, వరి పంట ధ్వంసం
- అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని రైతుల వేడుకోలు

లేమూరు గ్రామంలో నేలకూలిన బొప్పాయి తోటను చూపుతున్న రైతు మధుకర్‌రెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 20 : మండలంలోని లేమూరు గ్రామంలో శనివారం రాత్రి భారీ ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన పడటంతో పండ్ల తోటలు, వరి పంటలు ధ్వంసమయ్యాయి. దాంతో రైతులు పెద్ద ఎత్తున పంట నష్టపోయారు. ఫారెస్ట్ నుంచి సమీపంలోని దేవాలయం వద్ద ఒకే చోట భారీగా వడగళ్లు, ఈదురు గాలులతో కూడిన వర్షం పడటడంతో గూడూరు మధుకర్‌రెడ్డికి చెందిన ఆరు ఎకరాల పొలంలో వేసిన బొప్పాయి చెట్లు కూలిపోయాయి. అదేవిధంగా మాజీ ఎంపీటీసీ యాదయ్యతోపాటు పలువురి రైతుల వరి పంటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పంట చేతికి వచ్చే సమయంలో వడగళ్ల వాన రావడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి ప్రభుత్వం న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

ముగిసిన వర్క్‌షాప్

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 20: శాస్త్రీయ సంగీత నృత్యాలు, లలితకళలు, జానపదాలు అన్నీ భారతీయ సంస్కృతిలో భాగమని రాష్ట్ర ఖజానా,లెక్కల శాఖ ఉప సంచాలకురాలు జి. వసుంధర అన్నారు. సుల్తాన్‌బజార్‌లోని శ్రీ కృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో నవ్య నాటక సమితి నిర్వహించిన మూడురోజుల 'చైత్ర చంద్రిక' అభినయ వర్క్‌షాప్ ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి వసుంధర ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. యువకళాకారులందరూ మన సంస్కృతికి రాయబారులన్నారు. యువ కళాకారులు వర్క్‌షాప్‌లో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందన్నారు.

సేవారత్న, ప్రతిభా రత్న అవార్డులు ప్రదానం

అవార్డులను బహూకరిస్తున్న కొంపల్లి సత్యనారాయణ, మల్యాద్రి

రవీంద్రభారతి, ఏప్రిల్ 20 : హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో పలువురు సామాజిక సేవకులకు హెచ్ఆర్‌పీఎస్ సేవారత్న, ప్రతిభారత్న అవార్డుల బహూకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, రిటైర్డ్ జిల్లా జడ్జి, సుప్రీం కోర్టు న్యాయవాది నేరెళ్ల మల్యాద్రి, హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ, బీరెల్లి చంద్రశేఖర్ గుప్తా విచ్చేసి వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారికి పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా నేరెల్ల మల్యాద్రి మాట్లాడుతూ.. సమాజసేవకులకు అవార్డులు బహూకరించడం వల్ల వారు సమాజానికి మరింత సేవలు అందిస్తారని పేర్కొన్నారు. హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజసేవకులను గుర్తించి అవార్డులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు.

గిరిజనులు రాజకీయంగా ఎదగాలి

జవహర్‌నగర్, ఏప్రిల్ 20: గిరిజనులు చదువుతోపాటు రాజకీయంగా రాణించినప్పుడే ప్రగతి సాధిస్తారని, ఐక్యంగా పోరాటాలు చేసి తమ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ఇన్‌చార్జి తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ఈనెల 25న నిర్వహించే తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గిరిజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శి స్వరూప, శ్యామలత ఆధ్వర్యంలో ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని గిరిప్రసాద్‌నగర్‌లో గోడ పత్రికను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల25న తలపెట్టిన మహాసభలకు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజేశ్వరి, పద్మమ్మ, లావణ్య, రేణుక, అమృతమ్మ, సత్తెమ్మ పాల్గొన్నారు.

'వైభవ్‌నగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించండి'

అంబర్‌పేట, ఏప్రిల్ 20 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ వైభవ్‌నగర్ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ వాసులు కార్పొరేటర్ బి. పద్మ తరపున కాలనీకి వచ్చిన బి. వెంకటరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కాలనీలో ఉన్న పార్కు రీమోడలింగ్ పనులు ఆగిపోయాయని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, వాన నీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సమావేశం

సమావేశంలో ప్రసంగిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు టీవీ గోపాలాచారి

అబిడ్స్, ఏప్రిల్ 20: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని జీసీ హాల్‌లో ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ వార్షిక సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టీవీ గోపాలచారి విచ్చేసి ప్రసంగించారు. స్వాతంత్రానికి పూర్వం ప్రారంభించిన ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ నేతృత్వంలో పలు విద్యాసంస్థలు కొనసాగుతున్నాయని తెలిపారు ఒక మంచి ఉద్దేశంతో ఆనాడు ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ స్థాపించడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ జి. భాగ్యనారాయణ, కార్యదర్శి బీఎన్. రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శి టి.చంద్ర శేఖర్, కోశాధికారి బి.హనుమంతరావు, ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ ప్రభా శంకర్, సభ్యులు హరినాథ్ రెడ్డి, సుభేష్ రెడ్డి, అశ్విన్ మార్గం, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు, ఎకనామిక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కామర్స్ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

ఖైరతాబాద్,ఏప్రిల్ 20: కామర్స్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రెషర్స్ ప్లాట్‌ఫామ్ గ్లోబల్ సంస్థ సీఈవో సయ్యద్ ముఖ్రం తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. ఫైనాన్స్ రంగంలో రాణించాలన్న ఉద్దేశంతో కామర్స్ విద్యను అభ్యసిస్తున్నా..సరైన శిక్షణ లేక అనేకమంది అవకాశాలను అందిపుచ్చుకోవడంలేదన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేక ఫైనాన్స్ కోర్సులను అందుబాటులోకి తెచ్చామని, నామమాత్రపు ఫీజుతో శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తిగల వారు తమ వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కందుకూరు, ఏప్రిల్ 20 : మండలంలోని లేమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం మండలకేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. 25 ఏండ్ల తర్వాత ఒకే చోట కలుసుకోవడంతో విద్యార్థుల ఆనందానికి అవధులేవు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాము స్థిరపడిన విషయాలను చర్చించుకున్నారు. రోజంతా ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపుతోనే వెనుకబాటుతనం మాయం

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 20 : వెనుకబడిన కులాల్లో విద్యా ప్రమాణాలు పెంచడం ద్వారానే వెనుకబాటు తనాన్ని పోగొట్టవచ్చని వక్తలు అన్నారు. తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో గంగ పుత్ర టీచర్స్ రాష్ట్ర స్థాయి సదస్సు గంగ పుత్ర విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం తులసీరాం దాస్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, విశ్రాంత ఐఏఎస్ అధికారి లక్ష్మీనారాయణ పాల్గొని విద్య గొప్పదనాన్ని వివరించారు. గంగ పుత్రులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలంటే ఉన్నత చదువులు అభ్యసించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గంగ పుత్ర టీచర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ జి. మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా ఇ. గోపి, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ బి రమేశ్, జి. శ్రీకాంత్, ఎం రాజ్యలక్ష్మి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్. రమాదేవి, ఆర్. వీరస్వామి, కోశాధికారిగా ఏ శ్రీనివాస్ ఎన్నికైనట్లు తెలిపారు.

రైతులను పట్టించుకోని ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలి

సమావేశంలో మాట్లాడుతున్న జవాన్, కిసాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గండే సురేంద్రనాథ్

రవీంద్రభారతి, ఏప్రిల్ 20 : సైనికులు, రైతులను పట్టించుకోని ప్రభుతాల అకృత్యాలను నిలువరించేందుకు భారతీయ జవాన్ కిసాన్ పార్టీ అవిర్భవించిందని, సైనికులు, రైతుల కోసం పనిచేస్తుందని భారతీయ జవాన్ కిసాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గండే సురేంద్రనాథ్, నారాయణ ప్రభాకర్ అంకుష్ అన్నారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వక్తలు నారాయణ ప్రభాకర్ అంకుష్, జాతీ య సమన్వ కర్త సుదర్జీ మోహన్‌రావు, జగ్‌బీర్‌సింగ్, టి. రమేశ్, బోల్లి ఆదామ్‌రాజ్, కొంద్రు అజయ్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టే సైనికుల సమస్యలు గాలికి వదలేస్తున్నారని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల అభ్యున్నతి కోసం బీజేకేపీ పార్టీ పనిచేస్తుందన్నారు. దేశం కోసం పోరాడిన సైనికులు దేశానికి అన్నం పెట్టే రైతన్నలు అందరూ ఏకం కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్. సునీత, శివప్రసాద్‌గౌడ్, ఎం. రాజయ్య, పి. నిరంజన్‌రెడ్డి, మాధవరెడ్డి, జి.హనుమంతరావు, ప్రేమ్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నేదునూరులో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 20 : సీఎం రిలీఫ్ ఫండ్‌ను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని నేదునూరు గ్రామ మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి అన్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సూచనల మేరకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నేదునూరుకు చెందిన శోరిల్లకు రూ.60 వేలు, సంతోషకు రూ. 29,500వేలు, యశోదకు రూ. 19,500 వేలు, యాదిరెడ్డికి రూ. 10వేలు మంజూరు చేసింది. ఆయా చెక్కులను ఆదివారం గ్రామంలో మాజీ సర్పంచ్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పర్కిటి మనోహర్, నాయకులు యాదయ్య, సలావుద్దీన్, నల్ల శ్రీధర్, నయీమ్ భేగ్, లక్ష్మణ్, ఇబ్రహీం, నాగేశ్, మున్నా, ఆంజనేయులు గణేశ్, చంద్రమౌళి, రాజు, పరశురామ్, జగన్, సమీర్ పాల్గొన్నారు.

జిల్లా కరాటే చాంపియన్‌షిప్‌లో స్వర్ణం

9వ హైదరాబాద్ జ్లిలా కరాటే చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం మణికొండలో నిర్వహించారు. ఈ పోటీల్లో నార్సింగి గ్రామానికి చెందిన జల్లి హన్విక ముదిరాజ్ గోల్డ్ మెడల్ సాధించి మరోసారి సత్తా చాటింది. గతంలోనూ పూణేలో జరిగిన జాతీయ స్థాయి చిన్నారుల కరాటే పోటీలలో హన్విక స్వర్ణ పతకాన్ని సాధించి రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నేక్నామ్ పూర్ భాష్యం స్కూల్ తరపున హన్విక కతా, కుంతీ కరాటే పోటీల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించి రికార్డు నిలుపుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. - మణికొండ, ఏప్రిల్ 20

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

కాచిగూడ, ఏప్రిల్ 20: రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(65)ఆదివారం మలక్‌పేట.. డబీర్ పూర రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా అదే సమయంలో వచ్చిన గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో ఆ వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. నీలి రంగు చొక్క, ఆకుపచ్చ రంగు లుంగీ ధరించి, ఎత్తు 5.2 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 9948695948 లో సంప్రదించాలని తెలిపారు.

ఫోన్ల దొంగ అరెస్ట్

కాచిగూడ, ఏప్రిల్ 20: రద్దీగా ఉన్న రైళ్ల ను ఎంచుకొని ఫోన్ల దొంగతనాలకు పాల్పడుతున్న యువకున్ని కాచిగూడ రైల్వే పోలీ స్ లు అరెస్ట్ చేశారు. రైల్వే ఇన్ స్పెక్టర్ ఎల్ల ప్ప వివరాల ప్రకారం.. పటాన్ చేరులోని చంపాపేట్‌కు చెందిన జంపయ్య కుమారుడు శ్రీకాంత్(21) జులాయిగా తిరుగుతూ రద్దీగా ఉన్న రైళ్లలో ఫోన్లు దొంగిలిస్తూ వచ్చిన డబ్బుతో జల్సా చేస్తుంటాడు. వారం రోజుల క్రితం కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఫోన్లను దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు కాచిగూడ రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టుకుని విచారించగా చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడు శ్రీకాంత్ నుంచి రెండు ఫోన్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

సేవే లక్ష్యంగా సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ కృషి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 20: సేవే లక్ష్యంగా సన్ రైజ్‌చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మోపర్తి శ్రీకాంత్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం యాప్రాల్ బాలాజీనగర్‌లో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ శ్రీనివాస్ కొంతకాలంగా నరాల సమస్యతో బాధపడుతూ పని చేసుకోలేకపోతున్నాడు. అతడి భార్య అపర్ణ గొంతు క్యాన్సర్‌తో బాధపడుతూ చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు వారికి రూ. 20వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- పెద్ద ఎత్తున పాల్గొన్న క్రైస్తవులు

కృష్ణతులసీనగర్ బేతనీయ బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ సామ్యేల్‌బాబు, సంఘ పెద్దలు



దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్ట్ చర్చిలో భక్తులకు సందేశమిస్తున్న పాస్టర్ డాక్టర్ బోడ సాలమాన్

మలక్‌పేట, ఏప్రిల్ 20: ఏసుప్రభువు మరణించి తిరిగి లోకానికి పునరుత్థానమైన రోజు ప్రపంచానికే శుభదినమని కృష్ణతులసీనగర్ బేతనీయ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ సామ్యేల్‌బాబు బైరపోగు అన్నారు. ఈస్టర్ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం బేతనీయ బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సామ్యేల్‌బాబు భక్తులకు శాంతి సందేశం ఇచ్చారు. ఏసుప్రభువు మరణించిన తర్వాత మూడో రోజున తిరిగి లేచి సృష్టికి కాపలాగా ఉన్నారని వివరించారు. కార్యక్రమంలో పాస్టర్ షీలా డోరతి బైరపోగు, భక్తులు పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్ట్ చర్చిలో..

అదేవిధంగా దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ డాక్టర్ బోడ సాలమాన్ భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. పరుల క్షేమాన్ని కోరి ప్రార్థనలు చేయడమే క్రైస్తవమని అన్నారు. కల్వరి సిలువపై తన రక్తాన్ని చిందించి ఏసుప్రభువు అందరి పాపాలను కడిగి వేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జూనియర్ పాస్టర్ కే. శాంత్‌కుమార్, బాప్టిస్ట్ చర్చి కమిటీ అధ్యక్షుడు వి.లూకానందరావు, ఉపాధ్యక్షురాలు కే.రాణిప్రమీలతోపాటు విజయశేఖర్, ఇందర్‌జీ, కే. ప్రసాద్, పి. మోహన్‌బాబు, వెంకటరత్నం, ఆండ్రీవ్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు

బీటెక్ విద్యార్థి అదృశ్యం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 20: బీటెక్ విద్యార్థి అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఘట్‌కేసర్ అడ్మిన్ ఎస్సై ప్రభాకర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ పట్టణంలోని ఓ హాస్టల్‌లో ఉంటూ అవుషాపూర్‌లోని వీబీఐటీ కళాశాలలో బీటెక్ చదువుతున్న విద్యార్థితులసికుమార్ శనివారం సాయంత్రం నుంచి ఫోన్ స్విచాప్ చేసి అదృశ్యం అయ్యాడు. హాస్టల్ నిర్వాహకులు అతని తండ్రి పెరుమళ్ల కిషన్‌కు సమాచారం ఇవ్వడంతో బంధుమిత్రులు, స్థానికంగా వెతికినా ఫలితం లేకపోవడంతో ఘట్‌కేసర్ పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అలరించిన విద్యార్థుల భరతనాట్య ప్రదర్శన

నృత్య ప్రదర్శనతో అలరించిన విద్యార్థులు

బేగంపేట్, ఏప్రిల్ 20: అభ్యుదయ ఫెస్టివల్ సుబ్బలక్ష్మీ నృత్యశాల ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్‌లో కళాక్షేత్ర పూర్వ విద్యార్థిని సుబ్బలక్ష్మీ నాయత్వంలో నృత్య కళా ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థినులు చేసిన భరత నాట్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా అలరింపు నుంచి అభంగ్ వరకు వివిధ రకాల నృత్యాలను విద్యార్థులు ప్రదర్శించి సభికులను మంత్రముగ్ధులను చేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

చిక్కడపల్లి, ఏప్రిల్ 20: గాంధీనగర్ లోని అశోక్ నగర్ కల్చరల్-వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'నెల నేలా కళా వెన్నెల' సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆపాత మధురాలు-సంగీత విభావరి, కూచిపూడి నృత్య ప్రదర్శన, కథక్ నృత్యం, ఆడేనే శివుడి తాండవం, పేరిణి నృత్యం లాంటి అనేక సంకృతిక కార్యక్రమాలను కళాకారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాకారులను బీజేపీ నాయకుడు ఎ.వినయ్‌కుమార్ అభినందించారు. సర్టిఫికెట్లను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యప్రకాశ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ అంజిబాబు, వై ఆర్ రెడ్డి, పద్మావతి, శివనాయుడు, నాగలక్ష్మి, సూర్యనారాయణ, ఎంవీవీ సూర్యనారాయణ, ఉమ, రామలక్ష్మి పాల్గొన్నారు.

శంషాబాద్‌లో మజ్జిగ పంపిణీ

వేసవిలో ప్రజలకు దాహం తీర్చాలనే లక్ష్యంతో సామాజికవేత సిద్ధురెడ్డి శంషాబాద్ పట్టణంలో మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రానికి పట్టణంతో శంషాబాద్ మండలం షాద్‌నగర్, మహేశ్వరం, కొత్తూరు, నందిగామ తదితర ప్రాంతాల ప్రజలుపెద్ద ఎత్తున తరలివచ్చి మజ్జిగ సేవిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

– శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 20

కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 20: యువత ఉచిత శిక్షణ శిబిరాలను ఎంచుకొని తమకు నచ్చిన రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు. మే 1 నుంచి 30వరకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ భావన రుషికాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో నిర్వహించనున్న ఉచిత కంప్యూటర్ కోర్సులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ కోర్సులు, టైపింగ్, రైటింగ్, సీ లాంగ్వేజ్ లాంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. యువతకు ఉపయోగపడే ప్రాజెక్టులపై తమ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గొంత్యాల శ్రీనివాస్, సామల యాదయ్య, కొంకటి ఆంజనేయులు, చిరంజీవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు కంప్యూటర్, ప్రిం